
డిసెంబర్ - 2019
₹30

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD
88






- స్త్రీజీవన దృశ్యకావ్యాలు: శ్యాం బెనెగల్
- 'తెలంగాణ పాట సమగ్ర సమాలోచన'
- చరిత్రలో వెలుగు చూడని చీకటి కోణాలు
- పర్యావరణం - తాత్విక దృక్పథాలు




ISSN 2581-3188

విషయసూచిక


# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 8 సంచిక : 4 పేజీలు : 68

డిసెంబర్ - 2019


# లోపలి పేజీల్లో...





ఎం.ఎల్. జయసింహ ................ ఏ.వి.రామమోహన్ నాయుడు ........ 6

హరితహారంతో అడవులకు జీవం (ఎడిటోరియల్) ........ ఎం. వేదకుమార్ ........ 7

చరిత్రలో వెలుగు చూడని చీకటి కోణాలు ........ సంగిశెట్టి శ్రీనివాస్ ........ 9

మన్ను దేశదిమ్మరిని చేసిన నవల 'ఛంఘిజ్‌ఖాన్' ........ పరవస్తు లోకేశ్వర్ ........ 13

పర్యావరణం - శాస్త్రం - నైతికత - తాత్విక దృక్పథాలు ........ డా॥ ఆర్. సీతారామారావు ........ 15

హరితహారంతో అడవులకు జీవం ........ కట్టా ప్రభాకర్ ........ 20

చాళుక్య చక్రవర్తి త్రైలోక్యమల్లుని కొత్త శాసనం ........ శ్రీరామోజు హరగోపాల్ ........ 21

ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ : నవ్యజగతికి చిరునామా! ........ వుట్టా పెద్ద ఓబులేసు ........ 23

మూల సంగీత పరికరాలు రిజర్వ్ చేసుకోవాలి ........ దక్కన్ న్యూస్ ........ 26

నిజవిస్ఫులింగ కవి నీలా జంగయ్య పదాలు ........ అంబటి వేకువ ........ 28

'తెలంగాణ పాట సమగ్ర సమాలోచన' జాతీయ సదస్సు ........ డా॥ కె. నరేందర్ ........ 31

'బాలచెలిమి గ్రంథాలయాలు' ........ డా॥ పత్తిపాక మోహన్ ........ 33

పిల్లలు మనోవికాసం కోసం పాఠ్యేతర గ్రంథాలు చదవాలి ........ జగాష్‌విలి ........ 35

విలక్షణమైన పెయింటింగ్స్ శ్రీకాంత్ కుర్వ విశిష్టత ........ రామకృష్ణ కాంపాటి ........ 37

స్త్రీ జీవన దృశ్యకావ్యాలు శ్యాంబెనెగల్ చిత్రాలు ........ హెచ్. రమేష్‌బాబు ........ 39

'ఇంప్రింట్స్ ఆఫ్ టైమ్స్' - ఆవిష్కరణ సభ ........ దక్కన్ న్యూస్ ........ 42

తెలంగాణ ఉద్యమానికి పాట ఒక వరం ........ దక్కన్ న్యూస్ ........ 45

అప్పుడప్పుడు - 9 ........ బి. నరసింగరావు ........ 49

గోధుమ రంగు పిల్లి ........ కోట్ల వనజాత ........ 51

కన్నడ భాషలో 'ప్రజాకవి వేమన' ........ డా॥ గిన్నారపు ఆదినారాయణ ........ 55

సినారె సాహితీ పరిమళం ........ డా॥ వెల్దండి శ్రీధర్ ........ 57

బాల్యంలోనే సృజనాత్మకత.. ........ దక్కన్ న్యూస్ ........ 59

సామాజిక స్థితిగతులను ఆవిష్కరించిన గవ్వలు ........ డా॥ వాసరవేణి పరశురాం ........ 63

పుస్తక పరిచయం ........ దక్కన్ న్యూస్ ........ 65



సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**జగాష్ విలి**

స్పెషల్ కరస్పాండెంట్
**కట్టా ప్రభాకర్**
8106721111

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫొటోగ్రాఫర్
**బి.స్వామి**
8374995555

కవర్‌పేజీ ఫొటో
**శ్రీకాంత్ కుర్వ**

చిత్రాలు
**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

TELANGANA RESOURCE CENTRE
DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288 Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com



**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సాహిత్యం విభాగంలో
సలహాలు, సూచనలు అందించిన
డా॥ ఎస్. రఘుకు మా కృతజ్ఞతలు.



'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక సాహిత్య విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# పర్యావరణం - శాస్త్రం - నైతికత - తాత్విక దృక్పథాలు

మానవాళి చరిత్రలో పూర్వమెన్నడూ లేని విధంగా పర్యావరణ నమన్యలు, నంక్షోభాలు, నవాళ్ళు 21వ శతాబ్దానికల్లా అధికమయ్యాయి. ఇవి నానాటికీ మరింతగా పెరుగుతూ వస్తున్నాయి. పర్యావరణపరంగా మానవాళి ఎదుర్కోవలసి వచ్చిన ప్రతి సంక్షోభానికి మూల కారణం మానవులు నిర్వర్తించే కార్యకలాపాలలోనే దాగి ఉందనేది వాస్తవం.

జనాభా పెరుగుతూ ఉండటం వలన సహజ వనరులు తగ్గిపోవడం, క్షీణించడం రెండు మూడింతలు అవుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వ్యర్థ విషపదార్థాలు పెరిగి భవిష్యత్ తరాలను అనేక విధాలుగా బాధించే అవకాశాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రపంచమంతటా అటవీ ప్రాంతాలు, అడవులు, వ్యవసాయభూములు, చిత్తడి నేలలు, పచ్చిక బయళ్లు వృద్ధి చేయబడుతున్నాయి. వినియోగంలోకి వస్తున్నాయి. తద్వారా సంక్షోభం మరింత ముదురుతున్నది.

ఒకవైపు ఓజోన్ పొర విధ్వంసం, ఫలితంగా ఏర్పడే గ్రీన్‌హౌజ్ ప్రభావం గ్లోబల్ వార్మింగ్‌కు దారి తీస్తున్నది. మొత్తం మీద మానవ కార్యకలాపాలు వాతావరణాన్ని ప్రభావితం చేస్తూ అంతకంతకు ముప్పును సృష్టిస్తున్నాయి.



ఇప్పటికే అతి తీవ్రస్థాయిలో ఏర్పడిన సంక్షోభాలు భవిష్యత్తులో రెండింతలు కావటం జరుగుతుంది. వీటిని ఎదుర్కోవాలన్న, అధిగమించాలన్నా, పరిష్కరించాలన్నా కీలకమైన నిర్ణయాలను మానవాళి తీసుకోవలసి వస్తుంది. ఈ నిర్ణయాత్మక నందర్భంలో జరిగే లేదా తీసుకునే నిర్ణయాలలో ఏది సరైన నిర్ణయం? ఏది కాదనే సంశయం, సందేహం మానవాళికి వస్తుంది. ఏ నిర్ణయం మేలు చేస్తుంది? ఏది కీడు చేస్తుంది? ఏది ముప్పును నివారించగలగుతుంది? ఏది ముప్పుకు కారణమవుతుందనే చర్చ జరిగే నిర్ణయాలపై వస్తుంది. ఈ చర్చ విషయం ఎట్లా ఉన్నా అసలు సరైన నిర్ణయాలు తీసుకోవడమెలా అనే ప్రశ్న ఉత్పన్న మవుతుంది. సరైన నిర్ణయం తీసుకోవడమనేది ఎక్కడ మొదలవు తుంది? ఎక్కడ ముగుస్తుంది? తీసుకున్న నిర్ణయ ఫలితాలు ఎలా ఉంటాయి. మొదలైనవన్నీ ప్రశ్నార్థకాలుగానే ఉంటాయి.

అంటే పర్యావరణ నమన్యలు ఎదుర్కోవడానికి, పరిష్కరించడానికి గాని నిర్ణయం - అమలు - ఫలితం అనే మూడు అంశాలు ప్రధానంగా దోహదపడతాయి. అ మాటకొస్తే ఇవ్వాళ ప్రపంచం ఎదుర్కొంటున్న అన్ని విధాల విపత్తులకు సమస్యలకు మూలం కూడా ఇంతకు పూర్వం తీసుకోబడిన నిర్ణయాలే. అయినప్పటికీ అవి అప్పటి తరానికి మేలు కీళ్లను సమానంగానే కలిగించాయి. అవి ఎంత లాభదాయకమైనవి అయినా వాటితో పాటు విధ్వంస పరిణామాలను ముందుకు తెచ్చాయి. కాబట్టి జరిగిన నిర్ణయాలను కాకుండా అసలు నిర్ణయక్రమాన్ని జాగ్రత్తగా పరిశీలించాలనే అవగాహన ఇటీవల కాలంలోని పర్యావరణ తాత్విక చర్చల ద్వారా వెలుగులోకి వచ్చింది.

ఈ కారణంగానే మానవాళి పాటిస్తున్న ఎథిక్స్ గురించిన చర్చ పర్యావరణ తాత్విక చర్చలో తరచుగా ప్రాముఖ్యం వహించింది. ఇప్పుడు ఎథిక్స్ అంటే ఏమిటి అనే ప్రశ్న వస్తుంది. దీని గురించి ఈ విధంగా పేర్కొన్నారు. "The word ethics is derived from the Greek word ethos, meaning "Custom". In This sense, ethics refers to the general beliefs, attitudes or standards that guide customary behavior".

స్థూలార్థంలో నైతికత అని ఎథిక్స్‌ను పేర్కొనవచ్చు. అది ఒక కట్టుబాటు. సంప్రదాయం. జీవించే పద్ధతిని సూచించేది. ప్రవర్తనకు మార్గదర్శిగా ఉండేది. ప్రవర్తనా ప్రమాణాలను నిర్దేశించేది. దీనిలో సాధారణ నమ్మకాలు, వైఖరులు తదితరమైనవన్నీ ఉంటాయి. మరొక అర్థంలో పరస్పర హితార్థం అనివార్యంగా పాటించవలసిన నియమబద్ధ జీవన ధర్మంగా కూడా భావించవచ్చు. ఈ నైతికత ఏం చేస్తుందనే విషయంగా ఆలోచించినప్పుడు మరింత స్పష్టత వస్తుంది. పర్యావరణ తాత్విక చింతనకు సంబంధించిన వివరణ ఇట్లా ఉంది.


"Ethics involve a self conscious stepping back from our lives to reflect on what we should do, how we should act, and what kind of people we should be" ఈ వివరణను బట్టి చూస్తే మానవులుగా మనమేంచేయాలి, ఏ విధంగా వ్యవహరించాలి? ఎటువంటి వ్యక్తులుగా మనముండాలి అనే విషయాలను స్వీయచైతన్యంతో ఆలోచించటం ప్రతిఫలనాత్మక యోచనతో ఉండటం ముఖ్యమని తేలుతున్నది. ఇవి మానవుల నైతికత (ఎథిక్స్)లో అంతర్భాగంగా ఉంటాయని అర్థం అవుతుంది.

దీనిలో మానవులుగా మనమేం చేయాలి అనేది ఆచరణకు సంబంధించింది కాగా, మనమెట్లా జీవిస్తాం అనేది కొంత అమూర్తతకు సంబంధించింది. అసలు మనం ఏం చేయాలి? దేనిని విలువగా పరిగణించాలి అనే ఆలోచన కూడా దీన్లో ఇమిడి ఉంది. ఈ విషయమై ఎంతో విస్తృతమైన చర్చ పర్యావరణ తాత్వికాంశాల గురించి జరిగింది. జరుగుతూ ఉన్నది. పర్యావరణం అనేది శాస్త్ర సంబంధమైన విషయం,

సమస్య కాబట్టి శాస్త్ర, సాంకేతికమైన పరిష్కారాలు మాత్రమే దారి చూపుతాయనే వారున్నారు. పర్యావరణ సమస్యను కేవలం శాస్త్ర, సాంకేతిక అంశంగా కాకుండా ఒక జీవనవిధాన తాత్విక అంశంగా చూడాలనే అభిప్రాయంతో ఉన్నవారూ ఉన్నారు. ఈ రెండు అంశాలను నిలకడగా ఆలోచించవలసి ఉంది. అంటే ఒకరకంగా ఈ రెండు విధాలైన అభిప్రయాలు ఒకటి శాస్త్రం మీద నమ్మక, విశ్వాసాలను బలపరిచేది రెండో మానవ నైతికత గురించి యోజన చేసేదిగా భావించాలి. శాస్త్రం ఒక్కటే పరిష్కారం చూపలేదు అనేది ఒకటైతే, నైతికత మాత్రమే సమాధానం చూపదు అనేది రెండవ భావన.

**శాస్త్రం - నైతికత :**

పర్యావరణ సంబంధ సమస్యలకు సంబంధించిన విధాన నిర్ణయాలలో, ప్రజల సంస్కృతిలో శాస్త్ర, సాంకేతిక రంగాల ద్వారా పరిష్కారం దొరుకుతుందనే ఆశకూడా ఒకటి ప్రబలంగానే ఉంది. ఇందువల్ల శాస్త్రగత మార్గదర్శకాలపై విశ్వాసం కనబరుస్తారు. వీరి విశ్వాసంలో ఒక వాస్తవం ఉంది. అదేమంటే పర్యావరణ సమస్య అధికంగా సాంకేతిక విషయాలతో ముడిపడి ఉంటుంది. ఇది హేతుబద్ధంగానే ఉన్నట్లు భావించవచ్చు. నిజానికి క్రిమి సంహారకాల వాడకంలోని లాభ, నష్టాల గురించి ఒక తత్త్వవేత్త కంటే రసాయన శాస్త్రవేత్త బాగా చెప్పగలరు. అయితే ఇక్కడ ఇంకొక అంశం కూడా ప్రాధాన్యంలోకి వస్తుంది. అదేమంటే "Environmental issues raise fundamental questions about what we as human beings value, the kind of beings we are, the kind of lives we should live, our place in nature and the kind of world in which we might flourish".



వీటికి సంబంధించి సైన్సు చెప్పగల అంశాలు ఏమీ లేవు. కాబట్టే పర్యావరణ సమస్యలు నైతిక, తాత్విక ప్రశ్నలను లేవనెత్తుతాయి కనుక, అవి మానవులు ఏ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలనేది నైతిక బోధించగలుగుతుంది. సైన్సు మీద ఎంత విశ్వాస నమ్మకాలు ఉన్నప్పటికి గమనించాల్సిన అంశం ఇదే. అందుకే పర్యావరణ సమస్యలకు సంబంధించిన నిర్ణయాలను విషయ నిపుణులైన శాస్త్ర, సాంకేతిక రంగాల వారికి విడిచి పెట్టడమంటే, వీరి నిర్ణయాలు విలువల పరంగా తటస్థంగా ఉంటాయని కాదు. అవి వస్తు నిష్టమని కూడా కాదు. శాస్త్ర సాంకేతికతలమీద అధికంగా ఆధారపడుతూ ఉండటం సాధారణంగా జరిగేదే అయినప్పటికీ ఇదంత మంచిది కాదనే వాదం కూడా ఒకటి ఉంది. అయితే మానవ సంస్కృతిలో జ్ఞానం, సత్యం మొదలైన విషయాల గురించి ప్రశ్నించగల అధికారం అంతిమంగా శాస్త్రానికి ఉందనే నమ్మకం కూడ ప్రబలి ఉందన్న విషయాన్ని మరవకూడదు. పర్యావరణ సమస్యలనేవి ఏదో ఒక ప్రత్యేక అనుశాసన పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సాంకేతికాంశాలు కావు. పర్యావరణ సమస్యల కోణాలు ఎప్పుడూ ఏదో ఒక అనుశాసన పరిధి, పరిమితులకు లోబడి ఉన్నటువంటి అంశం కాదనే అవగాహన ఇక్కడ ముఖ్యం. ఉదాహరణకు క్రిమి సంహారకాలవల్ల ఏర్పడుతున్న కాలుష్యంలో వ్యవసాయ రంగం, జీవశాస్త్రంలోని వివిధ శాఖలు, రసాయన వైద్య, ఆర్థిక, రాజకీయ, న్యాయశాస్త్రాలు ఇమిడిపోయి ఉంటాయి.

కాబట్టే విలువలకు సంబంధించిన ప్రశ్నవేయకుండా ఏ పర్యావరణ సంబంధాంశం విడిగా లేదు. విలువల ప్రమేయం లేకుండా పర్యావరణ సమస్యలను యాంత్రిక పద్ధతిలో చెప్పుకున్నా, అర్థం వివరించుకున్నా మనకు పర్యావరణ సంబంధాల పట్ల ఉన్న అవగాహనను వక్రీకరణకు గురిచేసే అవకాశం ఉంది.

శాస్త్రం ఇచ్చే సమాచారం లేదా వాస్తవాల మీదనే మనం పూర్తిగా ఆధారపడటం కుదరదు. ముఖ్యంగా పర్యావరణ సవాళ్ళను ఎదుర్కోవటంలో శాస్త్రం మనకు ఎంత వెసులుబాటుతో ఉంటుందనేది కూడా ప్రశ్నార్థకమే. ఒకవేళ శాస్త్రం పేర్కొనే వాస్తవాలు నిశితమైనవి అయినా ఒక క్రమ పద్ధతిలో హేతుబద్ధంగా పరిశీలింపబడినవే అయినప్పటికీ ఆ వాస్తవాలు మాత్రమే పూర్తి విషయాలను ఆవిష్కరించవనేది గ్రహింపులో ఉండాల్సిన అంశం. అయితే ఏదైనా శాస్త్రం పూర్తి విషయాన్ని వివరించలేక పోయిందంటే అది ఆ శాస్త్ర సామర్థ్య రాహిత్యం కాదు సరికదా? ఆ శాస్త్రానికి ప్రశ్నలు సంధించటంలో ఉన్న పరిమితులుగా అర్థం చేసుకోవాలి. పరిమితులు ప్రశ్నలపరంగా ఏర్పడ్డప్పుడు, సమాధానాలలోనూ పరిమితులు వుంటాయి. పర్యావరణ పరంగా మనం శాస్త్రంపై ఆధారపడేముందు, అసలు శాస్త్రవేత్తలు అడిగే ప్రశ్నల గురించి తెలుసుకోవాలి. శాస్త్రవేత్తలు అడిగే ప్రశ్నలు ఎక్కువ సందర్భాలలో శాస్త్ర పరిధికి అవల ఉన్న కారణాలను నిర్ధారిస్తూ ఉంటాయి. ఈ పరిమితులను శాస్త్ర విషయంగా గుర్తించిన పర్యావరణ విశ్లేషకులు ఈ విధంగా చెపుతున్నారు.

"How we understand our world and, therfore how and what we value is significantly shaped by what science tell us about the world. The only serious alternative is to recognize that both science and ethics are essertial if we hope to make meaningful progress in meeting the environmental challenges that con front us".

దీనిని బట్టి చూస్తే ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం, విలువైనవిగా పరిగణించటమేనేది ప్రపంచం గురించి సైన్సు మనకు తెలియజెప్పే విషయాలమీద ఆధారపడి రూపు దిద్దుకుంటుంది. "Science with out ethics is blind, ethics with out science is empty". కాబట్టే మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలను పర్యావరణపరంగా పరిష్కరించాలంటే, అందుకు అర్థవంతమైన ప్రగతిని సాధించాలంటే ఈ రెండూ అవసరమే. ఒక తాత్విక దర్శనం

లేకుండా వొట్టి శాస్త్ర సమాచారం ఉన్నప్పుడు పర్యావరణ సమస్యలు పరిష్కరించబడవు. తాత్విక ఆలోచనలు మాత్రమే ఉండి శాస్త్రజ్ఞానం లోపించినప్పుడు పరిష్కారము దొరకదు. పర్యావరణ విధానాలకు, వాటి నిర్ణయాలకు వ్యక్తి, వ్యవస్థాగతంగా ఈ రెండూ ఉపకరించే అంశాలు.

**పర్యావరణం - నైతికత** (Ethics)

పర్యావరణ నైతికత అంటే సహజ పర్యావరణానికి మానవులకు మధ్య ఉండే సంబంధాలను గురించి ఒక క్రమ పద్ధతిలో పరిగణన చేయటం. దీనిని ఇలా నిర్వచించవచ్చు. "Environmental ethics assumes that moral norms can do govern human behavior towrds the natural world"

నైతిక నియమాలు ప్రకృతి ప్రపంచం పట్ల మానవ ప్రవర్తన ఎట్లా ఉండాలనే విషయాలను నిర్దేశిస్తుంది. పర్యావరణ నైతికత పర్యావరణ నైతిక సిద్ధాంతం ఈ నైతిక నియమాలు ఏమిటీ ఇవి ఎవరికి? మానవులకున్న భాధ్యతులు ఏమిటి? ఏ విధంగా ఇవి సమంజసమైనవి మొదలైనవాటి గురించి వివరిస్తుంది.



ప్రశ్నలను బట్టి భిన్న సమాధానాలను భిన్న పర్యావరణ నైతిక సిద్ధాంతాలు అందిస్తాయి. కొద్దిమంది తాత్వికులు సహజ ప్రపంచం పట్ల మానవులకు ఉన్న బాధ్యతలు పరోక్షమైనవని వాదిస్తారు. వనరుల పరిరక్షణ అనేది ఇతర మానవుల దృష్టిలో ఉంచుకొని నిర్వర్తించాల్సిన బాధ్యతగా దీనిని అభివర్ణించారు. ఈ వాదాన్ని మానవకేంద్రక వాదంగా వ్యవహరిస్తున్నారు. దీని ప్రకారం "Anthropcentric ("human centered") ethics holds that only human beings have moral value, thus although we may be said to have responsibilites, regarding the natural world, we do not have direct responsibilities to the natural world".

మానవ కేంద్రక నైతిక సిద్ధాంతం ప్రకారం మానవులు మాత్రమే నైతిక విలువ కలిగి ఉంటారు. సహజ ప్రపంచం పట్ల మనుషులకు బాధ్యతలున్నాయని చెప్పబడినప్పటికీ, సహజ ప్రపంచంలో మనుషులకు గల బాధ్యతలు పరోక్షమైనవే తప్ప, ప్రత్యక్షమైనవి కావు. దీనిని బట్టి చూసినప్పుడు మనుషులకు తమ సహజ ప్రపంచంలో ఉండాల్సిన ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలను ఆధారం చేసుకుని నైతికతకు సంబంధించిన సిద్ధాంతాలు రూపుదిద్దుకున్నాయని, వీటిని ప్రాతిపదికగా చేసుకుని పర్యావరణ చింతనాశీలుర ఆలోచనలు కొనసాగి ప్రభావితం చేశాయని అర్థం చేసుకోవచ్చు.

భవిష్యత్తు మానవ తరాలను లక్ష్యంగా చేసుకుని మన నైతిక బాధ్యతలుంటాయని గుర్తించడం ద్వారా మానవ కేంద్రక నైతిక సిద్ధాంతం కొంత విస్తరణను పొందుతుంది. ఈ విధానంలో అప్పటికి ఉనికిలో లేని మానవుల పట్ల కూడా మన బాధ్యతలు విస్తరించబడతాయి. మనుషులు మాత్రమే పరిగణనలో ఉండటం అనేది మానవ కేంద్రక దృష్టి. దీనిపై తొలినాళ్ల పర్యావరణ ఉద్యమంలో అనేక సమస్యలు చర్చకు వచ్చాయి. వనరులను కాపాడటం, అణువ్యర్థాల పంపిణీ మొదలైనవి ఈ దృష్టికోణం కలవిగా పరిగణింపబడినాయి.

మానవకేంద్రక సిద్ధాంతమే కాకుండా, పర్యావరణ నైతిక సిద్ధాంతాలలో మరొకటి కూడా ఉంది. మానవేతర కేంద్రక పర్యావరణ సిద్ధాంతమిది. దీని ప్రకారం తాత్వికులు కొందరు చెప్పేదేమంటే మానవుల పట్లనే కాకుండా సహజ అంశాల పట్ల మానవులకు ప్రత్యక్ష బాధ్యతలున్నాయని, ఉండాలని వాదించారు. "Nonanthropocentric ethics grants moral standing to such natural objects as animals and plants" ఇక్కడ కూడా ప్రమాణబద్ధ నైతిక సూత్రాల విస్తరణ, పరివర్ధిత పరచడం అవసరం అవుతుంది. జంతువులను నైతిక జీవులుగా పరిగణించడం వల్ల ఎన్నో వివాదాలున్నాయి. అయితే అంతరించిపోతున్న వృక్షజాతులు, జంతుజాలం గురించిన వాదలన్నీ ఈ మానవేతర పర్యావరణ నైతికతా సిద్ధాంతం కోవలోకి వస్తాయి.

కాబట్టి మానవ, మానవేతర పర్యావరణ నైతిక సిద్ధాంతాలను వాటి తాత్విక మూలాలను, మూల్యాలను చర్చించవలసి ఉంది.

చరిత్ర పొడవునా తాత్వికులు మానవుల నైతిక ప్రవర్తన, జీవితం గురించి ఒక నిర్దిష్ట పద్ధతిని పాటిస్తూ సంగ్రహాత్మక అవగాహనను వృద్ధిపరచి అందివ్వడానికి పూనుకున్నారు. ఇవి ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి విశ్లేషించడానికి, అంతిమంగా మూల్యాంకన పరచడానికి ఒక ప్రాతిపదికను సమకూర్చాయి.

ప్రతి సమాజానికి కూడా దానివే అయిన కొన్ని రకాల విశ్వాసాలు, నమ్మకాలు, వైఖరులు, ప్రమాణాలు ఉంటాయి. వీటిని విధిగా పాటించటం ఉంటుంది. ఏవి పాటింపబడాలనేది ఆయా సామాజిక సందర్భాలు, అవసర, అనివార్యతల మీద ఆధారపడి రూపుదిద్దుకుంటాయి.

గ్రీకు తత్తశాస్త్రం తొలినాళ్ళ నుండి కూడా తాత్విక నైతికత ఏది ప్రమాణబద్ధమో అది ఒప్పు అని అంగీకరించే విషయంలో సంతృప్తిచెందలేదు. ఇక్కడ ఒక అంశాన్ని ప్రస్తావించాలి. అదేమంటే "Ethics as a branch of philosophy seeks a reasoned examination of what custom tells us about how we ought to live" మనం ఎట్లా జీవించాల్సి ఉంటుందనేది సంప్రదాయం చెపుతుందో దానిని హేతుబద్ధమైన పరీక్షచేసే తాత్విక శాఖగా తత్వశాస్త్రం చూస్తుంది.

నేలను, భూమిని ధ్వంసం చేస్తున్న మానవాళి కూడా తాను చేస్తున్నది నైతికమని భావించే స్థితిలో లేదు. ఇప్పుడు ఈ విషమ స్థితి గురించి చెపుతూ పర్యావరణ రచయితలైన Leopold, Raachel Carson నైతిక, తాత్విక విషయాలపై మనకు ఇంతకు ముందులేని

పర్యావరణ చైతన్యాలను అందించారని DES Jardins వ్యాఖ్యానించాడు. ఎందుకంటే ఈ ఇద్దరు రచయితలకు ముందు పర్యావరణ పరంగా సంప్రదాయ విశ్వాసాలు, వైఖరులు, విలువలు మొదలైన వాటి గురించి మనం పరిమితమైన అవగాహనలోనే ఉన్నామంటాడు.

ఇటువంటి నైతిక సిద్ధాంతం అనేక తాత్విక ప్రశ్నలకు ఒక పద్ధతి ప్రకారం సమాధానాలను ఇవ్వగలుగుతుంది. ఇవి లేవనెత్తే ప్రశ్నలు వ్యక్తి నైతిక దృష్టికోణాల నుంచి వ్యవస్థ కోణం నుంచి లేదా ప్రజావిధానం గురించి కూడా సమాధానాలను ఇవ్వగలుగుతుంది. వీటి గురించి మరికొంత వివరంగా పేర్కొనవచ్చు. ఇందులో ఉండే నైతిక దృష్టికోణం నుంచి వచ్చే ప్రశ్నలు ఈ విధంగా ఉంటాయి.

"what should I do? what kind of person should I be ? What do I value? How should I live? Questions of social philosophy or public policy include; What type of society is best? what policies should we follow as a group?"

ఎంతో విస్తృతంగా వచ్చే ప్రశ్నలకు సమాధానాలు చెప్పటమే నైతిక తాత్విక సిద్ధాంతాలు చేసే పని. అంటే నైతికత వ్యక్తి. సామాజిక నైతికతలను ప్రశ్నిస్తుంది. విస్తృతార్థంలో నైతిక సిద్ధాంత తాత్విక విశ్లేషణలో నైతికత, రాజకీయ, ఆర్థిక, న్యాయ, సామాజిక ప్రశ్నలను కలిగి ఉంటుందని భావించవచ్చు.



పర్యావరణానికి సంబంధించి ఏయేనైతిక సంప్రదాయాలు ఏయే అంశాలను గురించి చర్చించాయో చూడవలసి ఉంది.

పర్యావరణ నైతికతకు సంబంధించి ఈ నాటికీ ప్రాసంగికంగా నిలిచే నైతిక సంప్రదాయాలలో అత్యంత ప్రాచీనమైనది ప్రకృతి నియమం (Natural law) లేదా ప్రలక్ష్యాత్మక సంప్రదాయం (telogical Tradition) ప్రకృతివాద తాత్వికుడిగా అరిస్టాటిల్ ఈ సంప్రదాయానికి ఒక ప్రాగ్రూపం (Archetype)గా నిలుస్తాడు.

ప్రకృతి వాదుల ప్రకారం విశ్వం మొత్తం ఒక క్రమానికి లోబడి చలనంలో ఉంటుంది. అది చాలా స్థిరంగా ప్రకృతి నియమాలకు లోబడి నడుస్తుంది. వీరి సిద్ధాంతం దృష్ట్యా "Nature always acts with a purpose, and the key to understanding anything lies in determining its essential purpose"

దీనిని బట్టి ప్రకృతి ఒక ప్రయోజన నిమిత్తం చలిస్తూ ఉన్నదని భావించవచ్చు. దేనిని అవగతం చేసుకోవాలన్నా దాని ముఖ్యమైన అంతర్లీన ప్రయోజనం గురించి తెలుసుకోగలిగితే చాలు. సహజవాదులు ప్రకృతి మినహా మరొకటి ఏదీ ప్రకృతికి అతీతమైనది ప్రకృతిలో లేదని భావిస్తారు. వీరు విశ్వసించేదేమంటే human beings, although special are part of the natural order and behave according to fixed laws and principles".

మానవులు ప్రత్యేకమైన వారైనప్పటికీ సహజ క్రమంలో భాగం కనుక నిర్దిష్ట సూత్రాలు, నియమాలకు లోబడి మాత్రమే వారు వర్తిస్తారు.

ప్రకృతి నియమాలు, సూత్రాలమీద దృష్టిసారించిన అరిస్టాటిల్ సైన్సును, ఎథిక్స్‌ను విడదీసి చూడలేదు. ఆయన దృష్టిలో జీవ, మనోవిజ్ఞాన శాస్త్రాలు నైతికశాస్త్రంలో ముఖ్యమైన అంగాలు. జీవశాస్త్రం అరిస్టాటిల్ దృష్టిలో జ్ఞానపరంగా అగ్రపీఠం వహిస్తుంది. జీవశాస్త్రం, నైతికతలను అరిస్టాటిల్ కలిపి చూడటం వలన పర్యావరణ విషయాలను ఈ సంప్రదాయ నైతిక సిద్ధాంతం ఉపకరించేదిగా మారింది.

ప్రతి జీవికి దానిదే అయిన లక్ష్యం లేదా ప్రయోజనం ఉంటుందనే దానితో పాటుగా, సహజ వస్తువులన్నిటికీ దీనిని అన్వయించవచ్చునని విశ్వసించాడు. దీని ప్రకారం "All things have a natural activity of function things are good when they fulfill this function or in terms mane common to this tradition, when they actualize their potential"

అన్నీ వాటి వాటి సహజ చర్యలు లేదా ప్రకార్యాలని కలిగి ఉంటాయి. వాటినవి నెరవేర్చినపుడు అవి మంచివి అంటే వాటిపని అవి చేయాలి. వాటి సామర్థ్యాలను అవి వాస్తవీకరించుకుంటాయి.

పోషక కార్యకలాపాలను నెరవేర్చుకోవటం వృక్షాలకు ఉత్తమం. ఫలితంగా అవి వృద్ధి పొందుతాయి. ఉత్పత్తి చేస్తాయి. జంతువులకు సైతం ఇది వర్తిస్తుంది. వీటితోపాటే సహజాతమైన ఆకలిని తీర్చుకుంటాయి. మానవులకు కూడా ఇవి వర్తించేవి అయితే వీటితోపాటు మానవులు ఆలోచనాత్మక, ఉద్దేశపూర్వక జీవితాన్ని గడుపుతారు. ఒక లక్ష్యం కోసం జీవించడమనే భావన థామస్ అక్వినాస్ రచనల్లో మరింతగా వృద్ధిపొందింది. థామస్ అక్వినాస్ ప్రధానం చేసినదేమంటే అరిస్టాటిల్ సైన్సు, ఎథిక్స్‌ను, క్రైస్తవ మత ధర్మశాస్త్రాన్ని సంశ్లేషించే పనిని చేపట్టారు. ఒక దివ్యప్రణాళిక ఏదో ప్రకృతి మొత్తాన్ని నిర్వహిస్తుంటుంది. అన్ని సహజాంశాల కార్యకలాపాలు దైవ ప్రణాళిక, ప్రయోజనాల అనుసారంగా నడుస్తుంటాయి. దైవం ఉత్తమం. ప్రకృతిలో ఆవిష్కారమైన ప్రయోజనాలన్నీ దైవప్రయోజనాలే. ప్రకృతి సామరస్యపూర్వకంగా పని చేయటం ద్వారా ఈ దైవ ప్రణాళికను ప్రకటించగలుగుతున్నది. దీని ప్రకారం "Nature itself has a purpose and the harmonious functioning of nature the goodness of gods plan"

దీని ప్రకారం ప్రకృతి నియమాలు, సహజ న్యాయం ప్రకృతిలో మనకు కనిపిస్తాయి. ఇవి క్రమబద్ధంగా దివ్యప్రణాళిక ప్రకారమే వర్తిస్తాయి. నియమాత్మక, నిర్దేశాత్మక నియమాలను నైతికంగా మానవులు పాటించాల్సి ఉంటుంది. ప్రకృతిలో సామరస్యంగా ఉండటమనేది ఉత్తమమైన వ్యక్తి కార్యకలాపం. అసలు ఇది ప్రకృతి

సామర్థ్యంలోనే ఉన్న ప్రధాన ధర్మం. పర్యావరణ వాదుల ప్రకారం పర్యావరణ వ్యవస్థలకు ఒక పొందికతో కూడిన క్రమం, సామరస్యం ఉంటుంది. వీరి ప్రకారం "All parts of an ecosystem and especially in all its biotic members have a distinctive place in the over all scheme. Each contributes to the natural order in its own way. Nature undeistrubed is good"

ప్రతీది దానిదైన పద్ధతిలో సహజక్రమానికి దోహదకారిగా నిలుస్తుంది. పర్యావరణ వ్యవస్థలు జీవం ఉన్నవిగా మొత్తం ప్రణాళికలో వేటికవే ప్రత్యేకస్థానాన్ని కలిగి ఉన్నటువంటివి.

కాబట్టి ప్రకృతిని ఏమీ చేయక పోవటం ఉత్తమం. ప్రకృతిని భంగపరచకుండా ఉంటే మంచిది. పర్యావరణ సమస్యలు ఉత్పన్నమయ్యేది ఎప్పుడంటే మానవుల జోక్యం పెరిగినప్పుడు మాత్రమే "Ecological problems arise when humans interfere with the natural order and treat other natural objects as having value only in so far as they serve human purposes"

మానవ ప్రయోజనాలను నెరవేర్చగలిగినప్పుడు మాత్రమే అవి విలువను కలిగి ఉండటం అనేది జరుగుతుంది. ప్రయోజనం తీర్చినప్పుడు సహజమైనవే అయినా విలువగలవాటిగా పరిగణన పొందకపోవటం అనేది జరుగుతుంది. ప్రకృతి మానవ ప్రమేయరహితంగా ఉన్నప్పుడు మాత్రమే సురక్షితం. ఈ అవగాహన వలన పర్యావరణ సమస్యల సంబోధనలో ప్రజావిధానాలను రూపొందించేటప్పుడు ఈ నైతిక సంప్రదాయం దోహదకారిగా నిలవగలుగుతుంది. ఈ విధంగా అరిస్టాటిల్ ఆలోచనా సంప్రదాయం ప్రతి జీవి సహజంగా ఏర్పడి ఉన్నా లక్ష్యసాధన క్రమం గురించి వివరిస్తుంది. లక్ష్యం పరిపూర్తి కావటం కోసమే అది చర్యలను చేపడుతుంది. దానిలో స్వీయ ఆసక్తులు ప్రయోజనమంటూ ఏమీ ఉండక పోవచ్చు. ఒకవేళ ఉన్నా అదికూడా ప్రకృతి సృష్టించిన / కల్పించిన అవసరంలోని భాగమే. ఈ విధంగా పర్యావరణ నైతికతను ఈ సంప్రదాయం విశదపరచింది.

*(ఈ అధ్యాయంలోని మిగతా భాగం వచ్చే సంచికలో)*

-డా॥ ఆర్. సీతారామారావు,
m : 9866563519
e : silametaphor@gmail.com



## కన్నీటి లోతు

గుండె లోతుల్లో నుంచి
తన్నుకొచ్చే ఏడుపు... ఎదలోనే ఆగిపోతూ...
నా కంటిలోని... నీరు
నాతో...
దోబూచులాడుతూనే
నన్ను అవహేళన చేస్తోంది...
నీవు కూడా నా ఉనికి పైనే ఆధారపడ్డావని
అంటూనే...
నా చెక్కిలి పైన ముత్యంలా మెరిసిపోతుంది...
కంటిలో నుంచి జాలువారుతూ...
నన్ను గెలవటం ఎవరితరం???
అంటూ
గేలి చేస్తూనే...
గెలుపు ఓటములు ఎవరికి ఎలా ఉన్నా కూడా...
కన్నీటి ప్రవాహంలో
ఎవరైనా... ఎప్పుడైనా...
కొట్టుపోవలసిందే... సుమా...
అప్పుడే కన్నీటి విలువ ఎరుగుట ఎవరికైనా సాధ్యం... అంటుంది

-సృజామి,
m : 8639260193
e : srujaamisathyanarayana@gmail.com

చందాదారులుగా చేరండి! **దక్కన్ ల్యాండ్** చందాదారులను చేర్పించండి!

'ఎం.వేదకుమార్ సంపాదకత్వంలో ప్రజాఉద్యమాల వేదికగా ఆరంభమైన 'దక్కన్‌ల్యాండ్' తెలుగు సామాజిక రాజకీయ మాసపత్రిక అనతికాలంలోనే అన్ని వర్గాల ఆదరణ పొందింది. తెలంగాణ ఉద్యమకారులకు కరదీపికగా మారింది. ఈ పత్రిక మరిన్ని వర్గాలకు చేరడంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధావుల అమూల్య సహకారాన్ని కోరుతున్నాం. చందాదారులుగా చేరడంతోపాటు తమకు తెలిసినవారిని చందాదారులుగా చేర్పించాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం.

**మా చిరునామా**
DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12, Himayatnagar
Hyderabad - 500 029. Mob: 9030626288
E-mail:desk.deccan@gmail.com, www.deccanland.com

**చందా వివరాలు:**
వార్షిక చందా : రూ. 300
2 సం॥లకు : రూ. 600
'దక్కన్ ల్యాండ్' పేరిట ఎంఓ, మనీయార్డర్, చెక్ లేదా నగదు రూపంలో చందామొత్తం చెల్లించవచ్చు.